సాక్షి
పార్వతీపురం మన్యం
శుక్రవారం । 16 । ఆగస్టు । 2024



అందరి సహకారంతో నగర అభివృద్ధి.. - 8లో
అందరి సహకారంతో విజయనగర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు.



గంజాయి కేసులో ముగ్గురి అరెస్ట్
గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, 4 కిలోల 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు టూటౌన్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. - 8లో



శ్రావణ సందడి
శ్రావణ మాసం రెండో శుక్రవారం జరిపే వర లక్ష్మీ వ్రతం సందర్భంగా జిల్లా కేంద్రంలోని గంటస్తంభం మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. - 8లో

న్యూస్‌రీల్

ఇదెక్కడి న్యాయం!

మక్కువ: మండలంలోని ములక్కాయవలస మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.స్వర్ణలతను సస్పెండ్ చేస్తూ విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేయడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఇవి రాజకీయాలకు అతీతంగా జరగాల్సిన ఎన్నికలు. వీటికి ఓ విద్యార్థి తండ్రి పసుపు రంగు చొక్కా వేసుకుని వచ్చారు. దీనిని ప్రిన్సిపాల్ విభేదించినట్టు సమాచారం. రాజకీయాలకు అతీతంగా జరగాల్సిన ఎన్నికలను రాజకీయం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. అయితే, పసుపుచొక్కా వేసుకున్న వ్యక్తి చొక్కాను తీసేసి ఎన్నికల్లో పాల్గొన్నారు. ఇదే విషయాన్ని ఇటీవల ప్రజాసమస్యల పరిష్కార వేదికలో మంత్రి సంధ్యారాణికి ఫిర్యాదు చేశారు. ఆమె ఆదేశాల మేరకు ఆగమేఘాల మీద అధికారులు ప్రిన్సిపాల్ తీరుపై విచారణ జరిపారు. ప్రిన్సిపాల్‌పై సస్పెన్స్ వేటు వేయించారు. దీనిపై ఉపాధ్యాయ లోకం మండిపడుతోంది. ప్రిన్సిపాల్ సూచనలో తప్పేముందని మేధావి వర్గం ప్రశ్నిస్తోంది. చదువుల నిలయంలో రాజకీయాలు చేయడం తప్పన్న విషయం తెలియకపోవడం విచాకరమని వాదిస్తోంది. తక్షణమే ప్రిన్సిపాల్‌పై సస్పెన్షన్‌ను ఎత్తేయకపోతే ఆందోళనకు దిగుతామని విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం.

త్యాగధనుల కష్టఫలమే స్వాతంత్య్రం

- మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర



జాతీయ జెండాను ఎగురవేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

సాలూరు: ఎంతోమంది త్యాగధనుల కష్టఫలమే నేటి స్వాతంత్య్రమని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. సాలూరు పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాజన్నదొర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వాతంత్య్ర ఫలాలు అనుభవిస్తూ బాధ్యతగా మెలగాలని పిలుపునిచ్చారు. దేశంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఈవీఎంల వినియోగంపై సామాన్యుల నుంచి సాంకేతిక మేధావుల వరకు అనుమానులు ఉన్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి మచ్చగా పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేదిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఇప్పటికే అందాల్సిన రైతులకు పెట్టుబడి సాయం, తల్లికి వందనం పథకం అమలుకు నోచుకోకపోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు వంగపండు అప్పలనాయుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, జేసీఎస్ కన్వీనర్ గిరిరఘు, వైఎస్సార్‌సీపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గొర్లె జగన్‌మోహన్ రావు, నాయకులు శంకరరావు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధే లక్ష్యం



జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం: ఉమ్మడి విజయనగరం జిల్లా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. జెడ్పీ కార్యాలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్య్ర దినోత్సవంలో ఆయన ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశ స్వాతంత్య్ర సాధనలో కీలకపాత్ర పోషించిన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు, సిబ్బందికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాటం ఫలితంగా సాధించుకున్న దేశ స్వాతంత్య్రాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందన్నారు. ఇదే సందర్భంలో విజయనగరం, పార్వతీపురంమన్యం జిల్లాల అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

మదినిండుగా ముువ్వన్నెల పండగ

బాలబాలికల సాంస్కృతిక ప్రదర్శనలు... పోలీస్ దళాల కవాతు.. వివిధ శాఖల ప్రగతిని ప్రతిబింబించే శకటాలు.. పోలీస్ జాగిలాల విన్యాసాలు.. స్వాతంత్ర్యోద్యమ నాయకుల కుటుంబ సభ్యులకు సన్మానాలు.. ఉత్తమ అధికారులకు సత్కారాలతో స్వాతంత్ర్య దినోత్సవం పార్వతీపురం జూనియర్ కళాశాల మైదానంలో గురువారం సంబరంగా సాగింది. జనం సాక్షిగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రతి ఒక్కరిలో స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తినింపింది.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న మంత్రి సంధ్యారాణి, కలెక్టర్, ఎస్పీ



పోలీస్ దళం కవాతు

- సుస్థిర అభివృద్ధి దిశగా అడుగులు
- ప్రతి ఎకరాకు సాగునీరు
- పేదల ఆకలి తీర్చేలా అన్నా క్యాంటీన్లు
- భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు
- ఇచ్చినమాట ప్రకారం 1.43 లక్షల మందికి పెంచిన పింఛన్లు
- సీతంపేటలో రూ.7 కోట్లతో పసుపు ఉత్పాదక కేంద్రం
- నేను సైతం నినాదంతో రక్తదానానికి ప్రోత్సాహం శుభపరిణామం
- ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు
- ఏనుగుల సమస్యపై ముఖ్యమంత్రితో చర్చించా..
- రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి
- ఘనంగా 78వ స్వాతంత్య్ర దినోత్సవ సంబరం

సాక్షి, పార్వతీపురం మన్యం:

సుస్థిర అభివృద్ధి దిశగా అడుగులు వేద్దామని, జిల్లా అభివృద్ధికి పునరంకితమవుదామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖమంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. పార్వతీపురం జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన 78వ స్వాతంత్య్ర సంబరాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. శాంతికపోతాలను ఎగురవేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. మంత్రి ప్రసంగం సాగిందిలా..

- ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మొత్తాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనసీయంగా పెంచారు. జిల్లాలో ఆగస్టు 1వ తేదీన నాటికి గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా 1.43 లక్షల మందికి రూ.59.58 కోట్లను పింఛన్లుగా పంపిణీ చేశారు. రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చారు. జిల్లాలో రీచ్‌లను గుర్తించి అనుమతులకు ప్రతిపాదనలు సమర్పిస్తాం.
- మన జిల్లా ప్రధానంగా వ్యవసాయ జిల్లా అని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృతనిత్యంతో ఉంది. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సీతంపేటలో రూ.7 కోట్లతో పసుపు ఉత్పాదక కేంద్రం ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇవ్వడం ఆనందదాయకం. ప్రభుత్వం 'ఇ-పంట' విధానంలో పంటల బీమా, పంటల సేకరణ తదితర రైతు సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు చేపడుతోంది. గ్రామాలు ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. సూక్ష్మసేద్యాన్ని ప్రోత్సహించాలి. జిల్లాలో ఆయిల్ పామ్ పంటకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసి సాగును ప్రోత్సహించే ఆలోచన చేస్తున్నాం. జిల్లాలో ప్రతి ఎకరాకు సాగు నీరు ఇవ్వాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది. రానున్న కొద్ది సంవత్సరాల కాలంలో మంజూరైన సాగునీటి పనులను పూర్తిచేసి జిల్లాలో 84,167 ఎకరాల సాగు స్థిరీకరణతో పాటు 12,309 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. కొత్తగా 5,557 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీటిని సరఫరాకు ప్రతిపాదనలు చేశాం.
- ప్రతీ విద్యార్థి చదువుకు దగ్గర కావాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం 'అమ్మకు వందనం' కార్యక్రమాన్ని అమలు చేయనుందని మంత్రి తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ఇదే స్ఫూర్తి కొనసాలి.
- జిల్లాలో రక్తకొరత నివారణకు 'మేము సైతం' నినాదంతో రక్తదానాన్ని ప్రోత్సహించడం శుభపరిణామం. రక్తదానానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలి. జిల్లాలో సాలూరు, పాలకొండలలో కొత్తగా రక్తనిధి కేంద్రాలు ఏర్పాటుకు, పార్వతీపురంలో బ్లడ్ కాంపొనెట్ సెపరేషన్ యూనిట్, సాలూరులో ఎన్ఆర్‌సీ, సీతంపేట, పార్వతీపురంలో గర్భిణుల వసతిగృహం, సాలూరులో వందపడకల ఆస్పత్రి, గిరిజన గ్రామాలకు ఫీడర్ అంబులెన్స్ సేవలు ఏర్పాటు చేర్యలు చేసుకుంటాం.
- జిల్లాలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం. సాలూరు నియోజక వర్గంలో 31 గ్రామాలకు తాగు నీటి సదుపాయం కల్పించేందుకు పనులు మంజూరు చేశాం. మరో 70 గ్రామాలకు త్వరలో పనులు మంజూరు కానున్నాయి. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని ఆర్వో ప్లాంట్లు అన్ని పనిచేసేలా చర్యలు తీసుకుంటాం.



పోలీస్ జాగిలా విన్యాసాలు

- జిల్లాలో పరిశ్రమల స్థాపన ఆవశ్యకత ఉంది. వలసల నివారణకు, ఆర్థికాభివృద్ధికి పరిశ్రమలు దోహదం చేస్తాయి. జిల్లాలో స్వయం సహాయక బృందాలను మరింత బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉంది.
- జిల్లాలో 19,803 స్వయం సహాయక బృందాల్లో 2,29,315 మంది సభ్యులు ఉన్నారు. వీరు తలంచుకుంటే జిల్లా రూపురేఖలు సమూలంగా మార్చగలరు. అనేక వనరులను ఉపయోగించుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.585 కోట్లు బ్యాంకు లింకేజీగా సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటాం.
- సీతంపేట మండలం పనుకువలస వద్ద 27 ఎకరాల్లో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు ప్రతిపాదించాం. జిల్లాలో పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా భూ బ్యాంకు ఏర్పాటుకు చర్యలు చేపట్టాం. వచ్చే ఏడాది కాలంలో 6,680 మందికి నైపుణ్య శిక్షణ అందించేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారుచేస్తున్నాం. నీతి ఆయోగ్ మన జిల్లాను ఆశావాహ జిల్లాగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు యువ శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు, వారు ఉన్నత స్థాయికి చేరి సమాజానికి మంచి చేసేందుకు 'గ్రామ, వార్డు విజ్ఞాన కేంద్రాలు' జిల్లాలో ఏర్పాటు చేస్తున్నాం.
- జిల్లాలో వచ్చే ఏడాది కాలంలో రూ.12 వందల కోట్ల మెటీరియల్ కాంపోనెంట్ జనరేట్ చేయాలన్నది లక్ష్యం. ఈ నిధులతో బీటీ, సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టవచ్చు. ప్రధాన రహదారులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించాం.
- జిల్లాలో సంచరిస్తున్న ఏనుగులను మళ్లించే అంశంపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులతో చర్చించాం. ఇతర రాష్ట్రాల నుంచి 'కుంకి' ఏనుగులను రప్పించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
- సహజసిద్ధ ప్రకృతి రమణీయతకు మన్యం జిల్లా నిలయం. జిల్లాలో పర్యాటక వనరులు కోకొల్లలు. సీతంపేట మండలం అడలి వ్యూ పాయింట్, ఎన్టీఆర్ అడ్వంచర్ పార్కు, గుమ్మలక్ష్మీపురం మండలం ఎస్.కె.పాడు పార్కు, తాడికొండ వాటర్ ఫాల్స్‌లతోపాటు ప్రతి ప్రదేశం సుందరమైన ప్రదేశంగా ఉంది. శంబర పోలమాంబ, పాలకొండ కోటదుర్గమ్మ, కోదులగుంప సోమేశ్వర ఆలయం వంటి ఆధ్యాత్మిక ప్రాంతాలు ఉన్నాయి. వీటిని అభివృద్ధి చేసి గొప్ప పర్యాటక జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, శాంతి భద్రతలను చక్కగా అమలు చేస్తున్న అధికార యంత్రాంగానికి అభినందనలు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలి.



పిరమిడ్ నృత్య విన్యాసం



బాలికల థింసా నృత్యం



స్టాల్స్ పరిశీలన

పార్వతీపురం టౌన్: జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, పశుసంవర్ధక, మత్స్య, జిల్లా విద్యాశాఖ, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, ఉద్యానవన, స్టేట్ బ్యాంక్ జిల్లా శాఖలు ఏర్పాట్లు చేసిన స్టాల్స్‌ను మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తిలకించారు.

ఆకట్టుకున్న శకటాలు

వ్యవసాయ, జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా విద్యా శాఖ, ఇంజినీరింగ్ శాఖ, గిరిజనాభివృద్ధి శాఖ, రాష్ట్ర విపత్తులు, అగ్ని ప్రమాద శాఖలు తమ ప్రగతిని తెలియజేస్తూ శకటాలను ప్రదర్శించాయి. వీటిలో విద్యాశాఖ శకటం ప్రథమ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వితీయ, గ్రామీణ నీటి పారుదల శాఖ తృతీయ బహుమతులను సొంతం చేసుకున్నాయి.



విద్యాశాఖ శకటం (ప్రథమ)



జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ శకటం (ద్వితీయ)



గ్రామీణ నీటి పారుదల శాఖ శకటం (తృతీయ)

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

స్వాగత నృత్యంగా ఠాగూర్ మున్సిపల్ ప్రభుత్వ బాలిక పాఠశాల నమో భారతం ప్రదర్శన ఆద్యంతం అలరించింది. కొమరాడ కేజీబీవీ విద్యార్థినుల పాడుదామా స్వేచ్ఛాగీతం, భామిని కేజీబీవీ బాలిలక థింసా నృత్యం, పార్వతీపురం డా. డీవీఎం ఉన్నత పాఠశాల విద్యార్థుల మన్యం డ్యాన్స్, గరుగుబిల్లి కేజీబీవీ బాలికల దిల్ సే ఇండియా, సీతానగరం మండలం జోగింపేట కేజీబీవీ బాలికలు 'సంఘటనం ఒక యజ్ఞం' భక్తి గీతాలకు నృత్య ప్రదర్శనలతో అలరించారు. వీటిలో ఠాగూర్ పాఠశాల (ప్రథమ), కొమరాడ కేజీబీవీ(ద్వితీయ), గరుగుబిల్లి కేజీబీవీ బాలికలు తృతీయ బహుమతి అందుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి, డీఆర్వో జి.కేశవనాయుడు, పార్వతీపురం ఆర్డీఓ కె.హేమలత, పాలకొండ ఆర్డీఓ వి.వెంకటరమణ, అదనపు ఎస్పీ డా.ఓ.దిలీప్ కిరణ్, ఏఎస్పీ సునీల్ షరోన్, పాలకొండ డీఎస్పీ జి.వి.కృష్ణారావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి పక్కి రవీంద్ర, రాజు వ్యాఖ్యతలుగా వ్యవహరించారు.



బాలికల నృత్య ప్రదర్శన

ఎంతోమంది త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యం

- కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్



పార్వతీపురం:

ఎందరో మహానుభావులు, త్యాగధనులు తమ ప్రాణాలను అర్పించిన ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ పటంలో ప్రథమ స్థానంలో నిలిపేలా యువత కృషిచేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కలలను నిజంచేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను కలెక్టర్ పంచిపెట్టారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్.శోభిక, ఇన్‌చార్జ్ డీఆర్ఓ జి.కేశవనాయుడు తదితరులున్నారు.

- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజలందరూ స్వేచ్ఛాజీవనం సాగించేందుకు అవసరమైన పరిస్థితుల కల్పనలో పోలీసులది కీలక పాత్రగా పేర్కొన్నారు. అలాగే, కోర్టు ప్రాంగణంలో రెండవ అదనపు జిల్లా జడ్జి దామోదరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తున్న కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జేసీ ఎస్.ఎస్.శోభిక



కోర్టు ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రెండవ అదనపు జిల్లా జడ్జి దామోదరరావు



జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి



పి.వీర్రాజు, డీపీఓ · డాక్టర్ బి.వాగ్దేవి, డీసీహెచ్ఎస్ · ఎంపీ కరుణాకర్, డీపీసీ జిల్లా మేనేజర్ · లోచర్ల రమేష్, డీఐపీఆర్ఓ · కెఎస్.వరప్రసాద్, జిల్లా హార్టికల్చర్ అధికారి · డీవీవీ ప్రసాదరావు, జిల్లా దేవదాయ శాఖాధికారి · వె.సత్యంనాయుడు, డీఆర్‌డీఏ పీడీ · రామచంద్రరావు, డ్వామా పీడీ · ఆర్.శివప్రసాద్, డీఎస్ఓ · ఎం.దేవుళ్ల నాయక్, సివిల్ సప్లై డీఎం · ఎ.శ్రీరామమ్మూర్తి, జిల్లా కోపరేటివ్ అధికారి · ఎల్.అశోక్‌కుమార్, జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ అధికారి · రాబర్ట్‌పాల్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి · వీవీ రమణ, ఆర్డీఓ · హేమలత, ఆర్డీఓ

డాక్టర్ ఎంవీఆర్ కృష్ణాజీ, పీఆర్ ఈఈ · బి. సత్యనారాయణ, డీపీఓ · ఒ.ప్రభాకరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ · ఎండీ గయాజుద్దీన్, ఎస్‌సీ వెల్ఫేర్ అధికారి · యు.సాయికుమార్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి · ఎం.శశికుమార్, జిల్లా రవాణా శాఖాధికారి · కె. శ్రీనివాసరావు, డీపీటీఓ · జె. శాంతీశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ · కె.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ · డాక్టర్ ఎస్. మన్మథరావు, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి · బోను గౌరీశ్వరీ, మున్సిపల్ చైర్‌పర్సన్ · పి.రామోజీరావు, ఓఎస్ఐఅండ్‌పీఆర్ · ఎస్.నారాయణరావు జిల్లా టూరిజం అధికారి · ఎం.అప్పారావు, ఎస్ఐ సీసీఎస్ · జి.శివకేశవనాయుడు, డీఆర్ఓ



గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ శ్యాంప్రసాద్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న జేసీ ఎస్ఎస్.శోభిక



డాక్టర్ ఎం. వినోద్ కుమార్, జిల్లా మెడికల్ నోడల్ అధికారి · వేణుగోపాల్ పాణిగ్రహి, ఏఎస్ఐ (ఉగాది సేవా పురస్కారం) · పి.సాయిప్రతాప్ నాయుడు (ఉగాది సేవా పురస్కారం) · బి. రవీంద్రరాజా, పార్వతీపురం ఎస్ఐ · సీహెచ్ వాసు నాయుడు, సాలూరు సీఐ · వై.అమ్మన్న రావు, గరుగుబిల్లి ఎస్ఐ · ఎం. చంద్రమౌళి, పాలకొండ సీఐ · జె.శ్రీనివాసరావు, హెచ్‌సీ(ఉగాది సేవా పురస్కారం) · టి.గౌరీశంకరరావు, హెచ్‌సీ (ఉగాది సేవా పురస్కారం) · ప్రయాగమూర్తి, డీపీఓ ఎస్ఐ · కె. శ్రీరాములు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (ఉగాది సేవా పురస్కారం) · ఎం.పురుషోత్తమ నాయుడు, కలెక్టరేట్ · చంద్రమౌళి, డీటీ, కలెక్టరేట్ · డి. పద్మావతి, ఎస్ఐ, ఎస్ఈబీ · డీఎండీ ప్రసాదరావు, సీఐ, డీసీఆర్‌బీ · ఎం.రామకృష్ణ, ఏఆర్ ఎస్ఐ · పి.రాంబాబు, రిజర్వ్ ఎస్ఐ · టి.శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ · ఎస్‌వీ అప్పారావు, ఏఆర్ డీఎస్పీ



డాక్టర్ పద్మజ · మహేంద్రకుమార్, జీసీసీ డీఎం · శ్రీనివాసరావు, సీసీ టు కలెక్టర్ · బి.శివ, సీసీ టు కలెక్టర్ · ఆదిత్య, సీసీ టు కలెక్టర్ · రామారావు, సీసీ టు జేసీ · ప్రదీప్, కలెక్టరేట్ · భవాని, కలెక్టరేట్ · మణిప్రభ, కలెక్టరేట్ · మహేష్ కలెక్టరేట్ · నవీన్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ · రామకృష్ణ, ఎంఆర్ఐ

ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు

పార్వతీపురం టౌన్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మహిళా శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, ఎస్పీ ఎస్‌వీ మాధవ్ రెడ్డి గురువారం ప్రశంసా పత్రాలు అందజేసారు.

క్లుప్తంగా

ఇసుక ట్రాక్టర్ సీజ్

భోగాపురం: డెంకాడ మండలం బంటపల్లి గ్రామం నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న బమ్మిడి రమణను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సూర్యకుమారి తెలిపారు. పోలీసులు భోగాపురంలో గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆ సమయంలో ఎటువంటి అనుమతులు లేకుండా బంటుపల్లి నుంచి భోగాపురానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని ట్రాక్టర్‌ను సీజ్ చేశామని ఎస్ఐ తెలిపారు.

కొవ్వాడ సర్పంచ్ దాతృత్వం

- సొంత నిధులు రూ. 12 లక్షలతో రహదారి, కల్వర్టుల నిర్మాణం



కల్వర్టు పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ రఘు

పూసపాటిరేగ: మండలంలోని కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు దాతృత్వంతో గ్రామంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. రహదారి సౌకర్యం లేకపోవడంతో పొలాలకు వెళ్లడానికి రైతులు ఏళ్ల తరబడి ఇబ్బంది పడ్డారు. పొలాల్లో పండించిన పంటను ఇంటికి తీసుకు రావడానికి కూడా చాలా ఇబ్బందులు పడే వారు. ఈ పరిస్థితుల్లో సర్పంచ్ రఘు తన సొంత నిధులు సుమారు 12 లక్షల రుపాయలతో కొవ్వాడ పొలాలలో గ్రావెల్ రహదారులు, కల్వర్టుల నిర్మాణం చేపట్టారు. నాలుగు రహదారులు, 12 కల్వర్టులు ఏర్పాటు చేసి రైతులకు ఆపద్బాంధవుడిగా నిలిచాడు. కోమటి చెరువుకు వెళ్లే రహదారి, చోడమ్మ అగ్రహారానికి పొలాల మీదుగా రహదారి, శిమ్మల వారి కళ్లాలకు రహదారి, శివాలయానికి వెళ్లే రహదారి, శ్మశానానికి రహదారి ఏర్పాటు చేశారు. కల్వర్టు పనులను తానే స్వయంగా పర్యవేక్షించి చేపడుతుండడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

సేవలతోనే గుర్తింపు



విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్ఐ మాధురికి ప్రశంసాపత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే లోకం నాగమాధవి, ఎంపీపీ కల్యాణి, తదితరులు

పూసపాటిరేగ: విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఆమె ప్రశంసాపత్రం, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంకితభావంతో సేవలు అందించినప్పుడు ప్రజల మన్ననలు పొందగలమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మహంతి కల్యాణి, తహసీల్దార్ తాడ్డి గోవింద, ఎంపీడీఓ ఎం. రాధిక, ప్రజాప్రతినిధులు మహంతి శ్రీనివాసరావు, ఎంపీజీ శంకరరావు, ఎస్. సత్యనారాయణ రాజు, పి.సన్యాసినాయుడు, మహంతి శివ, టి. సీతారాం, మహంతి లక్ష్మణరావు, ఎం.భోగేస్, పి.లక్ష్మీనాయుడు, పీడీఏ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



సేవలకు సత్కారం

పార్వతీపురం టౌన్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తమ తమ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మహిళా శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, ఎస్పీ ఎస్‌వీ మాధవ్‌రెడ్డి ప్రశంసా పత్రాలు గురువారం అందజేశారు. శాఖల వారీగా...

రెవెన్యూ శాఖ: కె.శ్రీనివాసరావు, ఎ.సురేష్‌కుమార్, బి.శివ జగన్‌మోహన్, సీహెచ్ రాజేష్, పి.లక్ష్మి వరప్రసాదరావు, టి.రామారావు, పి.ప్రదీప్ కుమార్, ఎం.మంజూష, ఎస్.ప్రదీప్‌చంద్ర, జి.శ్రీనివాసరావు, వై.సునీత, పి.పద్మ, కె.సాయిమనోజ్, కె.కార్తీక్, వెంకటమహేష్, ఎ.షణ్ముఖరావు, సీహెచ్ అప్పలనాయుడు, జీవీ జనార్దన్, కె.జయప్రకాష్, డి.గుణశేఖర్, వి.రామకృష్ణ, టి.గౌరీశంకర్, పి.గోపాలకృష్ణ, బి.నారాయణ, ఎస్.రాంబాబు, ఆర్.గుణప్రసాద్, ఎ.వివేక్, బి.కుమారస్వామి, ఎస్.లక్ష్మణనాయుడు, జె.రమేష్‌కుమార్, కె.శ్రీవిద్య, పి.సందీప్, టి.సంధ్య, పి.కరుణాకర్, ఎస్‌వీ శ్రీహరి, కె.పద్మ, ఎస్.గోపి.

పోలీసు శాఖ: కె.గిరిప్రసాద్, టి.సింహాచలం, కె.అశోక్, వి.కృష్ణంనాయుడు, జి.రమేష్, టి.రాజారావు, బి.సన్యాసిరావు, ఎంబీ రాజు, ఎం.సునీత, ఎస్.శ్రీనివాసరావు, వి.గణపతి.

ఆర్మ్‌డ్ రిజర్వ్: కెవి రమణ, పి.గంగయ్య, డీఎస్ఎన్ రాజు, పి.మహేశ్వరరావు, కె.వెంకటరావు, ఎ.సంజీవరావు, జి.రమేష్ రెడ్డి, బి.క్రాంతికుమార్, డి.రాజు, సీహెచ్‌వీ రమేష్‌కుమార్, ఆర్.లోకేష్, ఆర్.అప్పలస్వామి.

డీసీఆర్‌బీ: ఎం.భాస్కరరవు, టి.తాతబాబు.

ఐటీ కోర్: ఎం.సంతోష్‌కుమార్.

స్పెషల్ బ్రాంచ్: పి.రాంబాబు, జె.రాజేష్, పి.ఫాల్గునరావు, ఐ.సాయిప్రకాష్.

ఎస్ఈబీ: ఎస్.సింహాద్రి, బీవీఎన్ భూషణరావు, జి.గుణషేఖర్, జి.భూషణరావు.

సీసీఎస్: డి.నారాయణరావు.

మహిళా సెల్: పి.లావణ్య, జె.శ్రీనివాసరావు.

డీపీఓ: డి.సరస్వతమ్మ, డి.శ్రీనివాసరావు, వి.ఉమామహేశ్వరరావు, వై.శ్రీదేవి.

కమ్యూనికేషన్: వి.నాగరాజు.

హోం గార్డు: ఆర్.రాజేంద్రనాయుడు, కె.శ్రీనివాసరావు.

ఇంటిలిజెన్స్: యు.విజయ్‌కుమార్, ఐ.చిన్నారావు.

అగ్నిమాపక శాఖ: జె.సర్వేశ్వరరావు, ఎం.చిన్నయ్య, ఎస్.తవిటినాయుడు, బి.నాగభూషణరావు, వై.శైలజ, కె.గిరిసూర్యప్రకాష్, కె.దాలినాయుడు.

జైళ్ల శాఖ: పి.మోహన్‌బాబు, కె.గణేష్, కె.భారతి, వై.విజయలక్ష్మి.

సెరీకల్చర్: పి.పురుషోత్తమరావు, డి.లక్ష్మి.

కమర్షియల్ టాక్స్: డి.మోహనరావు, పి.మహేష్, డి.వసంతకుమారి.

ఐసీడీఎస్: డి.పూర్ణచంద్రుడు, కేవీ మాధవరావు, వై.నిర్మల, బి.అచ్చుతరావు.

కార్మిక శాఖ: పి.మురళీకాంతరావు.

గ్రౌండ్ వాటర్: జి.శ్రీనివాసరావు, జి.శాంతికుమారి, బి.సూర్యనారాయణ, బి.దుమారావు.

మత్స్యశాఖ: కె.ఆదినారాయణ, ఎ.కీర్తిప్రియ.

ఇరిగేషన్: ఎ.రాజేష్, పల్ల రవికుమార్.

ప్రజా ఆరోగ్యశాఖ: టిఈ ఆనందకుమార్, ఎస్.భువనేశ్వరి.

ఆయుష్ డిపార్ట్‌మెంట్: ఎం.సూర్యారావు, బి.గౌరమ్మ, వై.పద్మ.

మెప్మా: కె.సునీత, కె.లలిత.

ఏపీ టిడ్కో: వై.నాగరాజు, కె.సురేష్.

హేండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్: ఎస్‌వీ రమణ.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ: డాక్టర్ వి.పద్మజ, ఎస్.నాగభూషణరావు.

జిల్లా పరిషత్: షేక్ మహ్మద్ అలీబ్ జావేద్, కె.ఫణీంద్రకుమార్, బీజేవీ పాత్రో, బీఆర్‌కేవీకే నాయుడు, సీహెచ్ సత్యప్రసాద్, జి.శ్రీనివాసరావు, ఎస్.నారాయణరావు.

బీసీ వెల్ఫేర్: ఎస్.సుభద్ర, వి.పార్వతి, జె.జ్యోతిలక్ష్మి.

ఎకనామిక్స్ అండ్ స్టాటస్టిక్స్: వైవీ సత్యనారాయణ, కె.చిన్నారావు, డి.ఉమామహేశ్వరరావు, కె.రాఘవేంద్రరావు.

రవాణా శాఖ: డీవీఆర్‌ఈ సందీప్ తేజ, పి.లావణ్యకుమారి, ఎస్.ప్రమోద్, పి.నారాయణరావు.

ఏపీఎంఎస్ఐడీసీ: కె.ఎర్రంనాయుడు, వి.సత్యనారాయణ, ఎస్.ఇంద్ర.

డీసీహెచ్ఎస్: డాక్టర్ కె.శ్యామల, డాక్టర్ సీహెచ్ రాణి, టి.వెంకటరమణ, వీవీ చంద్రసాయి, బి.పంకజాక్షి, ఆర్.గణేష్‌కుమార్, పి.బాలమురళీకృష్ణ, ఆర్.బాలకృష్ణ, ఎస్.శంకరరావు, డాక్టర్ సత్యసుదీర్, ఎస్.శాంతనకుమారి, డి.హైమావతి, బి.వెంకటలక్ష్మి, పి.కంచయ్య, డాక్టర్ ఎం.మహేశ్వరరావు, జి.వెంకటరమణ, ఎం.శారద, యు.కమల, ఎ.శోభారాణి, డాక్టర్ ఎస్ఎల్ఎస్ స్వామినాయుడు, డాక్టర్ జి.ఈశ్వరమ్మ, డాక్టర్ ఆర్.సుకృత.

ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్: పి.ప్రకాశం, పి.భాస్కరరావు, వి.గౌరీశంకరరావు.

సివిల్ సప్లై కార్పొరేషన్: బి.ప్రసన్నలక్ష్మి, టి.గోపి, ఎస్.దుర్గా అపూర్వ, ఎ.సరస్వతి.

ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటీవ్ మెడిసిన్: ఎస్.లక్ష్మి, ఎస్.శాంతేశ్వరరావు.

పంచాయతీరాజ్: ఎం.రాధాకృష్ణ, బి.కోటేశ్వరరావు, జి.రవి, ఎస్.వెంకటరావు, ఏవీ రమణ.

కోపరేటివ్: ఎం.బాబ్జీరావు , బి.లక్ష్మీదుర్గ.

ఆర్‌డబ్ల్యూఎస్: జి.పావని, ఆర్.పవన్‌కుమార్.

ఆర్అండ్‌బీ: కె.విజయకుమార్, జి.సింహాచలం, కేవీఎస్ రవికుమార్.

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్: కె.అప్పన్న, పురుషోత్తమరావు.

వైద్యారోగ్య శాఖ: కె.ఉషారాణి, జి.లీలారాణి, ఎ.మానస, జి.హరికృష్ణ, డాక్టర్ ఎం.వెంకటప్రదీప్‌కుమార్, పీఎం కామేశ్వరావు, జి.వేణుగోపాల్, ఎల్.సత్తిబాబు, బి.పుష్ప, కె.సుబ్బలక్ష్మి, ఎం.ప్రభావతి, పి.యశ్వంతి, వై.తిరుపతిరావు, రాజేశ్వరి, ఎ.మురళీకృష్ణ, ఎ.సుజాత, బి.సావిత్రమ్మ, వై.పార్వతి, ఐ.లోకేశ్వరరావు, డి.సూర్యనారాయణ, సీహెచ్ ధనుంజయకుమార్, బి.రాము, పి.ఆదినారాయణ, టి.సుకుమార్ బాబు, టి.శ్రీనివాసరావు, ఎస్.రాజేశ్వరరావు, వై.లక్ష్మీనారాయణ, ఎ.జగదీష్.

ఏఈఎంఎస్: బి.విజయకుమార్, కె.త్రినాధ, సి.ప్రసాద్, ఎం.జగదీశ్వరరావు.

ఏపీఎంఐపీ: ఎస్.వెంకటరావు, బి.శాంతి స్వరూప్, కె.రమణ.

పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్: కె.సుమిత్ర, జి.రమణ, కె.కైలాశరావు, పి.లోకేశ్వరరావు.

ట్రెజరీ: ఎస్.భాస్కరరావు, కె.రామరాజు, జి.ప్రశాంత్.

ఫుడ్ అండ్ సివిల్ సప్లై: వై.కిరణ్‌కుమార్, ఎస్.రమేష్, షేక్ మహ్మద్ మౌళాలి, హరిప్రసాద్.

ఎన్‌టీఆర్ వైద్యసేవ ట్రస్ట్: డి.పద్మావతి, పి.వెంకటరమణనాయుడు, కె.గణపతిరావు, జి.శారద.

ఏపీ సోషల్ వెల్ఫేర్: కె.ఈశ్వరరావు, డి.విద్యాసాగర్, టి.తిరుపతిరావు.

పశుసంవర్ధక శాఖ: డాక్టర్ కె.జయకృష్ణ, పి.సంధ్య.

సాలూరు మున్సిపాల్టీ: ఎం.స్వర్ణ మంజరి, జి.శ్రీరామ్మూర్తి, వి.విజయకుమార్.

పార్వతీపురం మున్సిపాల్టీ: పి.కిరణ్‌కుమార్, డి.సురేష్‌కుమార్.

బ్యాంకింగ్: హెచ్ శేఖర్ బెహర్, ఎస్.పద్మావతి, వి.సత్యనారాయణ, ప్రతాప్‌కుమార్ మిశ్రా, కె.సాయికుమార్, పి.వీరవెంకటరామిరెడ్డి, జి.సూర్యనారాయణ, ఇ.వినోద్‌కుమార్, బి.నానాజీ.

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్: వి.రవికుమార్, సీహెచ్ శ్రీరాములు.

వ్యవసాయశాఖ: టి.వెంకటేష్, బి.శ్రీనివాసరావు, ఎం.శ్రావణ్‌కుమార్ నాయుడు, కె.సింహాచలం, పి.కృష్ణవంశీ, టి.రేవతి.

విద్యా శాఖ: వి.జయంతి, పి.సునీల్ వర్మ, జి.సూరిదేముడు, ఎం.శ్రీనివాసరావు, బి.అనూష్‌బాబు, ఎంతఈ రమణ జ్యోతి.

సమగ్ర శిక్ష: పి.భానుమూర్తి, పి.రోజా, డి.శివ, సీహెచ్ వాసు, ఎ.పోలినాయుడు.

హార్టికల్చర్: బి.ఝాన్సీరాణి, పి.వినోద్‌కుమార్, ఎస్.గణేష్.

ఎస్సీ సొసైటీ: పి.వెంకటరమణ, పి.వెంకటరమణ.

డ్వామా: కె.కేశవ, ఎంవీఎస్‌డీఆర్ శేషగిరిరావు, జి.సాయిశంకర్, ఎస్ఆర్‌టీపీ శైలజాకుమారి, జి.మధుసూదనరావు.

జీసీసీ: జె.రామారావు, వి.కృష్ణ ప్రసాదరావు.

స్కిల్ డవలప్‌మెంట్: ఎ.అప్పలరాము, ఎస్.మనోజ్ కుమార్.

ఎస్సీ వెల్ఫేర్ ఎంపవర్‌మెంట్: ఎం.నాగమణి, టి.శ్రీనివాసరావు.

అగ్రికల్చర్ మార్కెటింగ్: జె.పైడిపినాయుడు, రెడ్డి వెంకటప్రసాద్.

ఐటీడీఏ: ఎస్.రాజ్‌కుమార్.

ఏఎన్‌జీఆర్ యూనివర్సిటీ: కె.నాగేశ్వరరావు.

డీఆర్‌డీఏ: ఆర్.శ్రీరాములు, ఎం.సూరమ్మ, బి.రామినాయుడు, జె.అనంత, కె.మేరి.

సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్: బి.శ్రీదివ్య, ఎస్.ధనుంజయరావు, ఐ.రాజేశ్వరరావు.

శ్రావణ సందడి



శ్రావణ మాసంలో రెండో శుక్రవారం జరిపే వరలక్ష్మీ వ్రతం సందర్భంగా జిల్లా కేంద్రంలోని గంటస్తంభం మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. మహిళల తరలిరావడంతో మార్కెట్‌లో సందడి నెలకొంది. పూలు, పండ్లు, వివిధ రకాల పత్రాల కొనుగోలుకు జిల్లా కేంద్రంలోని మార్కెట్‌కు ప్రజలు పెద్ద సంఖ్యలో రావడంతో రద్దీ ఏర్పడింది. అదే సమయంలో వీటి ధరలు అమాంతం పెరిగాయి. సాధారణ రోజుల కంటే రెండు మూడు రెట్లు అధికంగా వ్యాపారులు విక్రయాలు జరిపారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం.

పోలీసుల అదుపులో గంజాయి నిందితులు

బొబ్బిలి: బొబ్బిలి పోలీసుల అదుపులో గంజాయి ముఠా నిందితులు ఉన్నట్టు తెలిసింది. గతంలో గంజాయిని తరలిస్తూ పట్టుబడక తప్పించుకున్న వారు ఇటీవల కొద్ది రోజుల క్రితం పడ్డట్టు భోగట్టా! ఈ విషయమై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. విచారణ చివరి దశకు వచ్చిన నేపథ్యంలో శుక్ర, శనివారాల్లో కేసు విషయాన్ని పత్రికలకు విడుదల చేసే అవకాశాలున్నాయి. అలాగే బాడంగి మండలం ముగడ కాలనీలో వృద్ధురాలు గెద్ద కృష్ణవేణిని హత్య చేసిన పారాదికి చెందిన పాత నేరస్తురాలు లలిత అనే మహిళను నిందితురాలిగా అదుపులోకి తీసుకున్న పోలీసులు ప్రస్తుతం ఆమెను విచారిస్తున్నారు. కేవలం ఒక్క ఆమే ఈ హత్య చేసిందా లేక మరెవరి సహాయాలున్నాయా అన్న కోణంలో ఆమెను విచారిస్తున్నారు. ఈ విషయంలోనూ పోలీసులు అరెస్టు చూపించి ఆమెను విలేకర్ల ముందు ప్రవేశ పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ విషయమై డీఎస్పీ పి.శ్రీనివాసరావు, సీఐ ఎం.నాగేశ్వరరావు వద్ద ప్రస్తావించగా మొత్తం రెండు మూడు నేరాలకు సంబంధించి త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని, దర్యాప్తులు కొలిక్కి వస్తున్నట్టు తెలిపారు.

గంజాయి కేసులో ముగ్గురి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న టూటౌన్ సీఐ శ్రీనివాసరావు (వెనుక ముసుగులో నిందితులు)

విజయనగరం క్రైమ్: గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి నాలుగు కిలోల 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు టూటౌన్ సీఐ టి.శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం వైఎస్ఆర్ నగర్ రైల్వేట్రాక్ పక్కన ఉన్న మట్టిరోడ్డు ప్రాంతంలో ఒడిశాకు చెందిన జగన్నాథ్, అరకు వేలీకి చెందిన కె.ధనలక్ష్మి, దాసన్నపేటకు చెందిన తంగేటి శరత్‌లను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. జగన్నాథ్, ధనలక్ష్మి అరకు వేలీ పరిసర ప్రాంతాల్లో గంజాయిని సేకరించి విజయనగరంలో శరత్‌కు అమ్మడానికి వచ్చారన్నారు. గతంలో ముగ్గురుపైనా కేసులు ఉన్నాయన్నారు. గంజాయిని సీజ్ చేసి, ముగ్గురిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

సమరయోధుల త్యాగాలు మరువద్దు..



చిన్నారులకు స్వీట్లు అందజేస్తున్న ఎస్పీ వకుల్ జిందల్



జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్

విజయనగరం క్రైమ్: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మరువద్దని ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. పోలీస్ సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అనంతరం ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని సాయుధ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ ముఖ్య అతిథిగా పాల్గొని సాయుధ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అదేవిధంగా పీటీసీలో నిర్వహించిన కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపాల్ టి.ఆనందరావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎంఎం.సోల్మన్, ఏఆర్ డీఎస్పీ యానివర్స్, విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావు, డీటీసీ డీఎస్పీ ఎం.వీరకుమార్, తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో నగర అభివృద్ధి..

- నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి

విజయనగరం: అందరి సహకారంతో నగర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎంతో మంది త్యాగధనుల ఆత్మార్పణ ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రతిఒక్కరూ ఆదర్శప్రాయంగా తీసుకోవాలన్నారు. నగరపాలక సంస్థ నుంచి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. 5 కోట్ల రూపాయలతో చెరువులను సుందరీకరించామన్నారు. రెండున్నర కోట్ల రూపాయలతో ప్రధాన జంక్షన్లను సుందరంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 4.20 కోట్ల రూపాయలతో వాటర్ ట్యాంకులను నిర్మించి ప్రజలకు రోజూ విడిచి రోజు నీటిని అందిస్తున్నామని చెప్పారు. 63 కోట్ల రూపాయలతో నీటి పంపిణీ విధానాన్ని మరింత మెరుగ్గా చేపట్టనున్నట్లు తెలిపారు. అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. వేడుకలలో డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ శెట్టివీరవెంకట రాజేశ్వరరావు, కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు, అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్ తిరుమలరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నారులకు మిఠాయిలు పంచిపెడుతున్న నగర మేయర్, డిప్యూటీ మేయర్